నమస్తే తెలంగాణ
ఖమ్మం
III | ఖమ్మం, గురువారం 1 మే 2025 | KHAMMAM

యాసంగి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

కలెక్టర్ల వీసీలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల

ఖమ్మం నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

ఖమ్మం, ఏప్రిల్ 30: యాసంగి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ధాన్యం కొనుగోళ అంశంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్‌లతో కలిసి హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లతో బుధవారం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. హెచ్ఎంటీ, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించామన్నారు. ఈ వీపీలో ఖమ్మం నుంచి ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు శ్రీజ, పీ.శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు సన్యాసయ్య, చందన్‌కుమార్, శ్రీలత, అలీమ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే అందజేయాలి

ఎర్రుపాలెం, ఏప్రిల్ 30: పెండింగ్‌లో ఉన్న ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది జీతాలను, పేస్కేల్ ఇప్పించాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో సురేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి జీతాలు అందకపోవడంతో అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కే.నాగరాజు, జే.లక్ష్మయ్య, జీ.బాస్కర్, ఆర్.కాంతమ్మ, నాగేశ్వరరావు, రియాజ్, డీ.సుధాకర్, ఎం.పుల్లారావు ఉన్నారు.

'ఎస్‌బీఐటీ'లో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ఫలితాలను విడుదల చేస్తున్న చైర్మన్ కృష్ణ

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 30: ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ అటానమస్ కళాశాలలో మొదటి సెమిస్టర్ ఫలితాలను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ బుధవారం విడుదల చేశారు. బీటెక్, ఎంటెక్, ఎంబీఏలో 2024-25 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫలితాలను వెల్లడించినట్లు చెప్పారు. కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి, సీవోఈ శివప్రసాద్, అకడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్, గంధం శ్రీనివాసరావు, రవీంద్రబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి(నేలకొండపల్లి), ఏప్రిల్ 30: రాష్ట్రంలో నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఏడాదిలో రూ.1070 కోట్ల ఆర్థిక సహాయం అందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి మండలంలోని తన క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు రూ.23.33లక్షలు, 35 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణం కోసం స్థలాల పరిశీలన

బోనకల్లు, ఏప్రిల్ 30: మండలంలోని లక్ష్మీపురం, చిరునోముల గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ మంగళవారం స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు లక్ష్మీపురంలో 495, 401 సర్వే నెంబర్లలో ఒక ఎకరం, చిరునోముల గ్రామంలో సర్వే నెంబర్ 152లో ఒక్కో ఎకరం చొప్పున స్థలాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ మనోహర్, రెవెన్యూ, విద్యుత్‌శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి: పగడాల

ఖమ్మం కమాన్‌బజార్, ఏప్రిల్ 30: దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ పేరుతో చేపట్టిన గాలింపు చర్యలను నిలిపేయాలని, మావోయిస్టుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలు జరపాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు డిమాండ్ చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల అధ్యర్యంలో బుధవారం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బలగాలను వెంటనే వెనక్కి తీసుకురావాలని కోరారు.

స్టాల్స్‌ను పరిశీలించిన ఎస్‌బీఐ ఆర్ఎం

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఆర్ఎం లింగస్వామి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 30: ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డులో ఎస్‌బీఐ ఉచిత శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఎస్‌బీఐ ఆర్ఎం లింగస్వామి పరిశీలించారు. ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణ పొందిన వారు తయారు చేసిన జ్యూట్ బ్యాగ్స్, సీసీటీవీ మరమ్మతులు, సెల్‌ఫోన్ సర్వీసింగ్, లేడీస్ టైలరింగ్‌కు సంబంధించిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ.. శిక్షణా కేంద్రాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో శిక్షణ సెంటర్ నిర్వాహకులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

కారేపల్లి, ఏప్రిల్ 30: ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని ఆదివాసీ ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు అలెం గురవయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వేరుపల్లి గ్రామంలో బుధవారం ఆదివాసీ గిరిజన ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్రెగుట్ట ప్రాంతంలో సైనిక బలగాలతో చేపడుతున్న ఏకపక్ష దాడులు, నిర్బంధాలు, ఎన్‌కౌంటర్లను నిలిపివేయాలన్నారు. మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేసి శాంతిని నెలకొల్పాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన ట్రైబల్ ఫోరం నాయకులు అలెం చంద్రయ్య, సమ్మయ్య, దనసరి శీను, వెంకన్న, కోటయ్య, నాగేశ్వరరావు, మంగమ్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వరిసాగు రైతులను ఆదుకోవాలి

కూసుమంచి(నేలకొండపల్లి) , ఏప్రిల్ 30: వరిసాగు రైతులను ఆదుకోవాలని కోరుతూ బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రైతుసంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. మండలంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రైతు సంఘం నాయకులు తోటకూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు బిక్కసాని గంగాధర్, శీలం గురుమర్తి, తాళ్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అత్యుత్సహం మానుకోవాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య

కూసుమంచి(నేలకొండపల్లి), ఏప్రిల్ 30: మండలంలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అన్ని వర్గాల కోసం పనిచేయాలే తప్ప, అత్యుత్సాహం ప్రదర్శించడం మానుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. మంత్రి పర్యటనకు వస్తున్నాడని చెప్పి బీఆర్ఎస్ పార్టీ తోరణాలు, జెండాలు తొలగించడం సరికాదన్నారు. అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ఒక రాజకీయ పార్టీ మెప్పుకోసం ఈ పనులు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో వెన్నబోయిన శ్రీనివాస్, మరికంటి ధనలక్ష్మి, నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, నెల్లూరి లీలా ప్రసాద్, అజయ్, ప్రవీణ్, నర్సింహారావు, హుస్సేన్, వాజీద్, శీలం వెంకటలక్ష్మి, సత్యనారాయణ, ఆదాం, సామేలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

సత్తుపల్లిటౌన్, ఏప్రిల్ 30: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ బుధవారం తెలిపారు. గురువారం సత్తుపల్లిలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎస్.కే.యాకోబు, శ్రీను, మురళీ, నాగరాజు, రమేష్, షౌకర్, సత్యనారాయణ, కనకారావు, ప్రసాద్, శ్రీను, వెంకట్, రాంబాబు, రమేష్ పాల్గొన్నారు.

'బసవేశ్వర ఆశయాలు ఆదర్శనీయం'

ఖమ్మం, ఏప్రిల్ 30: శ్రీమహాత్మా బసవేశ్వర ఆశయాలు ఆదర్శనీయమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గుడికందుల జ్యోతి అన్నారు. కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శ్రీమహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం బసవేశ్వర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి'

ఖమ్మం, ఏప్రిల్ 30: జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని టీఎన్‌జీవోస్ నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ బుధవారం వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభం: నామా

ఖమ్మం, ఏప్రిల్ 30: కార్మికుల శ్రమే అభివృద్ధికి మూలస్తంభమని ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా కార్మికులందరికీ బుధవారం ఆయన ఒక ప్రకటనలో కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 17వ లోక్‌సభలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో కార్మికుల హక్కులపై సభలో చర్చించినట్లు గుర్తుచేశారు.

ఎంపీవోకు వినతి

కూసుమంచి, ఏప్రిల్ 30: రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు మండలంలోని ఉపాధి హామీ పథకం ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది ఎంపీవోకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి సీతక్క ప్రకటించిన విధంగా ఉపాది హామీలో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, ఈసీ కరుణ, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాసరావు, భవాని, రవికాంత్, నర్సింహారావు, తులసి పాల్గొన్నారు.